ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా.. నేడు ప్రమాణం
సీబీఎస్ఈ బోర్డు పరీక్షలు.. ఏడాదికి 2 సార్లు
ముంబై, కోల్‌కతాపైకి దూసుకొస్తున్న ఆస్టరాయిడ్!
ముడా స్కామ్‌లో సిద్ధూకు లోకాయుక్త క్లీన్‌చిట్
మధ్యప్రదేశ్‌లో నలుగురు నక్సల్స్ ఎన్‌కౌంటర్
.......లోపలి పేజీల్లో

నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA
PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

గురువారం THURSDAY 20.2.2025 | హైదరాబాద్ HYDERABAD పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 సంచిక (Issue): 256 వెల (Price) రూ.6.50

సూర్యోదయం: 6-40, సూర్యాస్తమయం: 6-20. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి ఉదయం 9-58 వరకు, తదుపరి అష్టమి. నక్షత్రం: విశాఖ పగలు 1-30 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-53 నుంచి రాత్రి 7-39 వరకు. రాహుకాలం: పగలు 1-57 నుంచి పగలు 3-24 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-33 నుంచి ఉదయం 11-20 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-12 నుంచి పగలు 3-59 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-27 నుంచి మర్నాడు ఉదయం 6-13 వరకు.





హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన ముఖ్యనేతలు, ప్రతినిధులనుద్దేశించి మాట్లాడుతున్న పార్టీ అధినేత కేసీఆర్

# తెలంగాణ కన్నీళ్లు తెలిసింది బీఆర్ఎస్‌కే

- తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ బీఆర్ఎస్
- ఎప్పటికీ తెలంగాణ రక్షణ కవచం బీఆర్ఎస్సే
- డిలీట్ చేస్తే పదేండ్ల ప్రగతి మాయమైతదా?

తెలంగాణ కోసం.. తెలంగాణ సమాజంలోంచి ఉద్భవించి ఉజ్వల ప్రస్థానం సాగించిన బీఆర్ఎస్ రజతోత్సవాలు జరుపుకోవడం సాధారణ విషయం కాదు. మిగతా పార్టీలు వేరు.. బీఆర్ఎస్ పుట్టుక, ప్రయాణం వేరు! మిగతా రాజకీయ పార్టీలకు 25 ఏండ్ల చరిత్ర కేవలం పార్టీ చరిత్రే అవుతది. కానీ బీఆర్ఎస్ ప్రస్థానం, తెలంగాణ జీవనయానం రెండూ ఒక్కటే!

– కేసీఆర్

## జనం గుండెల్లోంచి గులాబీ జెండాను చెరిపేయలేరు: కేసీఆర్

- తెలంగాణ అసాధారణ పోరాట చైతన్యం ఆవిరికావొద్దు
- మరోపేరుతో మళ్లీ అడుగుపెట్టేందుకు చంద్రబాబు కుట్ర
- ఇంత తెలివితక్కువ పాలనను నా జీవితంలో చూడలేదు
- కాంగ్రెస్ మోసాలను తెలంగాణ సమాజం గ్రహించింది
- రైతులు, మహిళలు, వృద్ధులు అన్నివర్గాలు ఆగమైనయ్
- 14 నెలల్లోనే 57 మంది విద్యార్థులు చనిపోయిండ్రు
- ఎన్నికలు ఎప్పుడువచ్చినా బంపర్ మెజారిటీతో గెలుస్తం
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు రాబోతున్నది
- ఆ నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు పక్కా.. సిద్ధం కండి

### ఏడాదంతా రజతోత్సవ కార్యక్రమాలు

- ఆవిర్భావ దినోత్సవమైన ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ
- ఏప్రిల్‌లో రాష్ట్ర ప్లీనరీ.. ఆరోజు నుంచే పార్టీ సభ్యత్వ నమోదు
- గ్రామస్థాయి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణానికి చర్యలు
- కార్యకర్తలు, పార్టీ విభాగాల కోసం శిక్షణ కార్యక్రమాలు › 3
- బీఆర్ఎస్ ప్రస్థానం, తెలంగాణ బతుకుచిత్రం వేర్వేరుకాదు
- ప్రజాసమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు
- బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ దిశానిర్దేశం

14 నెలల్లోనే రైతులు, మహిళలు, వృద్ధులు, ఆటోడ్రైవర్లు, ఆఖరుకు గురుకులాల విద్యార్థులు కూడా ఆగమయ్యే పరిస్థితి వచ్చింది. మన హయాంలో గురుకులాల్లో చదివిన మన బిడ్డలు ఉన్నతాధికారులుగా తయారైండ్రు. ఇప్పుడు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు జరగని రోజు లేకుండా పోయింది. రాష్ట్రవ్యాప్తంగా 57 మంది అమాయక విద్యార్థులు చనిపోయిండ్రు. ఇందుకోసమా.. తెలంగాణ తెచ్చుకున్నది? - కేసీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ సామాజిక, చారిత్రక అవసరాల దృష్ట్యా.. తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ బీఆర్ఎస్ అని, తెలంగాణ రాజకీయ అస్తిత్వ పార్టీగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తన చారిత్రక బాధ్యతను నిర్వర్తించిన తెలంగాణ ప్రజల పార్టీ బీఆర్ఎస్ అని పార్టీ అధినేత కేసీఆర్ అభివర్ణించారు. తెలంగాణ కన్నీళ్లు తెలిసిన పార్టీగా.. తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను చైతన్య పరుస్తూ, › 2వ పేజీలో

## కేసీఆర్ పాలనలో.. కొత్త శిఖరాలకు

ఎలుగెత్తి చాటిన మరో నివేదిక



- తెలంగాణ విజయ ప్రస్థానంపై ప్రశంసల జల్లు
- మూడేండ్లలోనే 3.25 లక్షల కోట్ల పెట్టుబడులు
- దేశీయ ఐటీ ఎగుమతుల్లో 31% వాటా రాష్ట్రానిదే
- జీఎస్డీపీ, తలసరి, సాగు విస్తీర్ణం అన్నింటా రికార్డే
- 2020-21 నుంచి మూడేండ్లకుగాను ఎంఎస్ఎంఈ కౌన్సిల్ తాజా నివేదికలో వెల్లడి
- పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారింది
- ఎంఎస్ఎంఈ-ఈపీసీ చైర్మన్ డీఎస్ రావత్

› 5

కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను సమున్నతంగా నిలిపింది. ఆర్థిక పురోగతికి అవసరమైన అన్నిరంగాల్లో రాష్ట్రాన్ని ఆదర్శంగా నడిపింది. తెలంగాణ ప్రగతి ప్రస్థానానికి కితాబిచ్చిన వేదికలెన్నో! ప్రశంసించిన నివేదికలెన్నో! మొన్నటి ఆర్బీఐ రిపోర్ట్ అయినా.. నిన్నటి రాష్ట్ర గణాంక నివేదిక అయినా.. తెలంగాణ విజయయాత్రను వివరించినవే. తాజాగా ఎంఎస్ఎంఈ కౌన్సిల్ 2020-21 నుంచి మూడేండ్ల స్థితిగతులపై ఇచ్చిన నివేదిక వైభవోపేత తెలంగాణను కండ్లముందు నిలిపింది.




## కేటీఆర్ ఫొటో ఉన్నదా? టీస్టాల్ మూసెయ్!

### చిరువ్యాపారిపై 'అధికార' జులుం

- సిరిసిల్లలో సర్కారు కక్షసాధింపు చర్యలు
- ట్రేడ్ లైసెన్స్ లేదని బల్దియా అధికారుల సాకు
- కలెక్టరే మూసేయించారని బీఆర్ఎస్ విమర్శలు
- ఇప్పటికే ప్రతిపక్ష నేతలకు అరెస్ట్ వేధింపులు
- ప్రతిదీ గుర్తుపెట్టుకుంటం.. దేన్నీ మరువం.. కచ్చితంగా జవాబిచ్చి తీరుతం: కేటీఆర్ › 6










## ఫామ్ ల్యాండ్స్‌పై మీకేం హక్కు?

### వాటిని కొనొద్దని హైడ్రా ఎలా చెప్తుంది?

- ప్రీలాంచ్ అమ్మకాలను ఆపగలిగారా?
- తెలంగాణ వాళ్లెవరూ రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసుకొని బతుకొద్దా?
- నిప్పులు చెరిగిన రియల్టర్స్ అసోసియేషన్
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తామని హెచ్చరిక

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 19(నమస్తే తెలంగాణ): ఫామ్ ప్లాట్ల విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిధి దాటి మాట్లాడుతున్నారంటూ తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ మండిపడింది. తెలంగాణ ప్రాంతానికి చెందిన వారెవరూ రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసుకుని బతుకొద్దా? అని ప్రశ్నించింది. ఫామ్ సైట్లను కొనొద్దని చెప్పడానికి హైడ్రాకు ఎలాంటి హక్కు ఉన్నదని, ప్రభుత్వం ఆ › 11వ పేజీలో

## కోర్టుతో గారడీనా?

- ఇక్కడొకటి చెప్పి.. బయట వేరే చేస్తున్నారు
- ఇటు గడువు కోరుతూ అటు దర్యాప్తు ఏమిటి?
- పోలీసుల తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- ఫోన్‌ట్యాపింగ్ కేసులో హరీశ్, రాధాకిషన్‌లపై దర్యాప్తు నిలిపివేత.. అరెస్టుపై స్టే కొనసాగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై నమోదు చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల వ్యవహారంపై హైకోర్టు తీవ్రస్థాయిలో మండిపడింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన ఈ కేసులో పంజాగుట్ట పోలీసులు దర్యాప్తు పేరుతో వ్యవహరిస్తున్న తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. కోర్టులో ఒకటి చెప్పి.. మరొక విధంగా దర్యాప్తు చేయడంపై మండిపడింది. కోర్టులతో గారడీ చేస్తున్నారా అంటూ › 11వ పేజీలో